75 మీటర్ల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-జీకే వీధి : ఎనర్జీఎస్ నిధులతో వంచుల గ్రామానికి సిసి రోడ్డు నిర్మాణ పనులుకు శుక్రవారం శంకుస్థాపన చేశామని సర్పంచ్ వనపల కాసులమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.మూడు లక్షల రూపాయలతో 75 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టిన ఉన్నామని పేర్కొన్నారు.అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి కుమారి, ఎంపీటీసీ సరస్వతి పంచాయతీరాజ్ జై జ్యోతి బాబు వార్డు మెంబర్ వి.సోములమ్మ కె.రఘునాథ్ సచివాలయం సిబ్బంది వైసీపీ సీనియర్ నాయకులు ఏ.సత్తిబాబు ఎల్.గణపతి వి.రాజేష్ జానకిరామ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై ఎంపీడీవో సమీక్ష

విశాలాంధ్ర-గంగవరం : గృహ నిర్మాణ శాఖ ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలపై హౌసింగ్ ఏఈ వెంకటరాజుతో ఎంపీడీవో పీజీ రామకృష్ణ సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు లబ్ధిదారులకుసూచనలు,నలహాలు ఇస్తూ వారికి అవగాహన కల్పించాలని ఎంపీడీవో సూచించారు.

గృహ నిర్మాణాలను ప్రారంభించిన వారికి నిర్మాణాల స్థాయిని బట్టి బిల్లులు చెల్లించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఇ వెంకట్ రాజు మాట్లాడుతూ మండలంలో ప్రధాన మంత్రి అవసయోజన గ్రామీణ 2021-22(పిఎం ఏవైజి) పథకం నందు 328 గృహములు మంజూరు అయ్యాయని మొదలుకానివి 50, పునాది దశలో 75, పునాది పూర్తి అయినవి 43,గోడల ఎత్తు వరకు కట్టిన నవి 71, స్లాబ్ పూర్తి చేసి నవి -31, కంప్లీట్ అయనవి -58 మరియు ప్రధాన మంత్రి జన్మన్ 2023-24 & 2024-25 స్కీమ్ నందు 168 గృహ ములు మంజూరు అయినవి, మొదలు కానివి 51, పునాది పూర్తి అయినవి -93, గోడల ఎత్తు వరకు కటీ నవి 24. పై గృహలు ఉన్నాయన్నారు.

మంజూరైన గృహాలు అన్ని మార్చి 2025 సంవత్సరం మునకు పూర్తి కావాలి అన్ని ఎంపీడీవో హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు డి ఈ ఓ పాలుగున్నారు.

రైజ్ ట్రైబ్స్ యాప్‌తో గిరిజన కుటుంబాలపై సమగ్ర సర్వే

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : గిరిజన కుటుంబాల సమగ్ర సమాచారాన్ని రైజ్ ట్రైబ్స్ యాప్ తో సమగ్ర సర్వే చేసి ఆదాయ పెంపుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర టీడబ్ల్యూడీ ప్రోగ్రాం మేనేజర్ హరేరాము అన్నారు. మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో గిరిజన కుటుంబాల సమగ్ర సమాచారాన్ని శుక్రవారం సేకరించారు. ఇంటింటికెళ్లి అధికారులతో సర్వేను నిర్వహించారు. అల్లూరి జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గ్రామాలుగా కించుమండ, పేదలబుడు గ్రామాల్లో ఎంపిక చేయడం జరిగిందన్నారు. రైజ్ ట్రైబ్స్ యాప్ ప్రత్యేక వివరాలను సేకరించి గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు, ఆదాయ పెంపుతోపాటు అభివృద్ధికి అవసరమైన తోడ్పాటును అందించేందుకు వీలుంటుందన్నారు. అర్హత కలిగి ఇప్పటికి సంక్షేమ పథకాలు పొందని దీని ద్వారా గుర్తించి పథకాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ యాప్ రాష్ట్రమంతటా అమలు చేసేందుకు భాగంగా ముందుగా ఆయా గ్రామాలను ఎంపిక చేసి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమ్ సాగర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి పలు మండలాల సమస్యలు

విశాలాంధ్ర-జీకే వీధి : పాడేరు విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ను జనసేన పార్టీ పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబరు గొర్ల వీర వెంకట, జీ.కే వీధి మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరామని పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొయ్యాం ఇమ్మానియేల్ (సిద్దు) సోషల్ మీడియా నాయకులు బదుతూర్ పరమేశు బూత్ కన్వీనర్ సీనియర్ నాయకులు వనపల ఈశ్వరరావు, మధు కొర్ర రాజు,పాంగి చంటి, గేమ్మెల రాజు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు : ముంచంగిపుట్టు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రెయ్యల శ్రావణ్ కుమార్ మండల జనసేన పార్టీ నేతలు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ తెలిపారు. వీరితో పాటు జనసేన పార్టీ మండల కార్యదర్శి గోల్లోరి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో రక్త పరీక్షలు

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో వైద్య సిబ్బంది విద్యార్థినిలకు రక్త పరీక్షలను నిర్వహించారు. వైద్యాధికారి రాంబాబు నేతృత్వాన విద్యార్థినిలకు ప్రత్యేక వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. రక్తహీనత పరీక్షలను నిర్వహించిన ఆయన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యకరంగా ఉండవచ్చని ఆయన తెలిపారు. ఎంఎలెచ్పి శీరిష, ఆరోగ్య సహాయకుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పెద్దఎత్తున కొనుగోలు నమోదు చేసిన అమేజాన్ పే గిఫ్ట్ కార్డ్స్

విశాలాంధ్ర-పాడేరు : అమేజాన్ విధానంలో బహుమతులను అందచేసే సౌకర్యం మరియు విలక్షణలతో కస్టమర్లను ఆనందపరిచే దశాబ్దపు సంబరాలలో భాగంగా, భారతదేశపు కస్టమర్లకు బిలియన్‌కు పైగా గిఫ్ట్ కార్డ్స్‌ను విజయవంతంగా అందచేసానని అమేజాన్ పే ప్రకటించింది. ఇది విస్తృతమైన భారతదేశపు గిఫ్ట్ కార్డ్ మార్కెట్‌లో ఈకార్డ్స్‌కు పెరుగుతున్న ఆదరణను చూపించింది. క్విక్ సిల్వర్ బ్రాండ్ పేరు కింద పైన్ ల్యాబ్స్ ద్వారా మరియు అమేజాన్ పే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (అమేజాన్ పే)తో బ్రాండ్ తో జారీ చేయబడిన ఇవి 2014 ఆర్థిక సంవత్సరంలో విడుదలైన నాటి నుండి, అమేజాన్ పే గిఫ్ట్ కార్డ్స్ కస్టమర్లకు స్థిరంగా విలువను అందచేసాయి, ఇయర్-ఆన్-ఇయర్ లో రెండంకెల వృద్ధిని చూపించాయి. అమేజాన్ పే ఇప్పుడు అమేజాన్ షాపింగ్ వోచర్స్, అమేజాన్ ఫ్రెష్ వోచర్స్, అమేజాన్ ప్రైమ్ వోచర్స్, మరియు కొత్త అమేజాన్ గోల్డ్ వోచర్స్ సహా విస్తృతశ్రేణి గిఫ్ట్ కార్డ్ ఆప్షన్స్‌ను అందిస్తోంది.

7 మండలాల ముంపు ప్రజల సదస్సును జయప్రదం చేయాలి

సిపిఐ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-చింతూరు : ఈనెల 10వ తేదీన వేలేరుపాడు మండల కేంద్రంలో జరిగేపోలవరం 7 ముంపు మండలాల సదస్సు ను జయప్రదం చేయాలని కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారాన్ని సిపిఐ నాయకులు మండలంలోచేపట్టారు. తోలుత చట్టి గ్రామం లోను, అనంతరం వీరా పురం, చింతూరు లలో కరపత్రాలు పంచారు. ఈ సదస్సుకు వేలాది మంది హాజరు కావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి రంజాన్, చింతూరు మండల కన్వీనర్ తుర్రం మురళి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : బాల్య వివాహాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అరకు గ్రామపంచాయతీ నేరేడువలస అంగన్వాడి కార్యకర్త పవిత్ర కిశోర బాలికల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల దశ నుండి మహిళ దశ వరకు పరిణితి చెందే దశను కిశోర బాలికలుగా పరిగణించడం జరుగుతుందన్నారు. ఈ వయస్సు బాలికలలో శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అనేక మార్పులను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. బాల్యం వయసులోనే వివాహాలు చేసుకుంటే చట్టరీత్య నేరమని చెప్పారు. బాల్య వివాహాల అనర్థాల పట్ల వివరిస్తూ గుడ్ టచ్, బెడ్ టచ్, గురించి వివరించారు. అనంతరం పిల్లల పట్ల తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని, వారికి ఎటువంటి మానసిక వత్తిడికి గురి చేయకూడదని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యుడు కె. గంగాధర్ కిశోర బాలికలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు ప్రాంతంలో తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

తిరుమల తిరుపతి వేంకటేశ్వరుని ఆశీస్సులు తీసుకొన్న రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం వెళ్లి వెంకటేశ్వరుని ఆశీర్వాదం తీసుకొన్నారు. అంతకముందు దేవస్థాన అదనపు ఈ. ఓ వెంకయ్య చౌదరితో కలిసి అరకు కాఫి ప్రమోట్ చేసే విదంగా సహాకరించాలని జీసీసీ కాఫీతో పాటు జీసీసీ స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ జీసీసీ అభివృద్ధికీ సహక రించాలని గిరిజనులకు ఎంప్లాయిమెంట్ తిరుమల లో ఇచ్చే విధంగా చూడాలని పాడేరు ప్రాంతంలో తిరుమల దేవస్థానం నిర్మాణం జరగాలని మరియు ఏజెన్సీ ప్రాంతాల్లో కళ్యాణ మండపాలు ఎర్పాటు చైయాలని ప్రజలు కోరుతున్నారని అనుమతి వచ్చే విధంగా చూడాలని అదనపు ఈఓను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ కోరారు తప్పకుండా మీరు ఇచ్చే వినతులను పరిశీలించి చూస్తామని సానుకూలంగా స్పందించి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్ వెంట టీడీపీ రాష్ట్ర ఎస్‌టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుభారావు బాకూరు సర్పంచ్ వెంకటరమణారాజు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అనిల్ ఎస్‌వి శ్రీనివాస్‌చౌదరి, నాగభూషణ్ ఐసిసి క్రికెట్ కోచ్ మోహన్‌సుందర్ తదితరులు ఉన్నారు.

వృత్తి విద్యా కోర్సులను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

వృత్తి విద్యా కోర్సులతోనే ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర-చింతపల్లి : వృత్తి విద్యా కోర్సులు చేయడం వల్ల ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకోవచ్చని బాలిక విద్యాభివృద్ధి అధికారి సూర్యకుమారి అన్నారు. మండలంలోని తాజంగి కెజిబివి బాలికల ఆశ్రమ విద్యాలయ ఎస్ ఓ సుమ మాధురి ఆధ్వర్యంలో తాజంగి కస్తూర్బా విద్యాలయంలో బాలికలకు వృత్తివిద్యా కోర్సులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సూర్య కుమారి మాట్లాడుతూ ఒకేషనల్ ఐటీ -ఐటీఈఎస్ ఎం నీలిమ ను ఈ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడానికి ఉపాధ్యాయురాలిగా నియమించినట్లు తెలిపారు. ఈ కోర్సులు నేర్చుకోవడం ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో సహసర ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

విధినిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు : ఐటిడిఏ పిఓ

విశాలాంధ్ర-దేవీపట్నం : ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు సకాలంలో విధులకు హాజరుకావాలని లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెలగపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా ఈ ఆసుపత్రిలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారి విధులకు సకాలంలో హాజరు కాలేనందున ముందుగా నోటీసు జారీ చేయాలని రంపచోడవరం ఏడిఎం&హెచ్ఓను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యాధికారులు సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా ఎప్పటికప్పుడు సకాలంలో విధులకు హాజరుకావాలని లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి పేర్కొన్నారు. ఏజెన్సీలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివిధ రకాలైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

హోంగార్డులు వెన్నుముకలాంటివాళ్ళు : జిల్లా ఎస్పీ మాధవ్‌రెడ్డి

విశాలాంధ-పార్వతీపురం/బెలగాం : స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఘనంగా 62వ హెూంగార్డ్స్ ఆవిర్భావన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పి ఎస్.వి మాధవ్ రెడ్డి, విశిష్ట అతిదులుగా జిల్లా అదనపు ఎస్పీ ఓ. దిలీప్ కిరణ్, పార్వతీపురం ఎ ఎస్పి అంకిత సురాన, ఆర్మ్డ్ రిజర్వు డిఎస్పీ థామస్ రెడ్డి హాజరై హెూంగార్డుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ కమాండర్ రమేష్ సారధ్యంలో హెూంగార్డ్స్ పెరేడ్ నిర్వహించగా జిల్లా ఎస్పీ పెరేడ్ ప్రత్యేక వాహనంలో పర్యవేక్షించారు. జిల్లా ఎస్పి ఎస్.వి మాధవ్ రెడ్డిమాట్లాడుతూ 1948 డిసెంబర్ 06 న హెూంగార్డ్స్ సంస్థ స్థాపించబడగా ,అప్పుడు హెూంగార్డ్స్ సంస్థ ఒక సాదారణ సర్వీస్‌లా మొదలయి, దేశంలో అన్ని రాష్ట్రాలలో అంచెలంచెలుగా ఎదిగి ఇప్పుడు పోలీస్ విబాగంలో వెన్నెముక వలే మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో హెూంగార్డ్స్ 1/3వంతు వున్నారని, పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా హెూంగార్డ్స్ 62వ రైజింగ్ డే జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు. హెూంగార్డ్స్ సిబ్బంది కొరత ఉన్నప్పటికీ త్వరలోకొరతలేకుండా కృషి చేస్తామన్నారు. నేరాలను కనిపెట్టుటలోను, కేసుల ఇన్వెస్టిగేషన్‌లో అదికారులకి సపోర్టింగ్ గా, సరికొత్త సాంకేతిక విబాగాలలో, ట్రాఫిక్ రెగ్యులేషన్లో, ఎలక్షన్ డ్యూటీలలో, పండగ డ్యూటీలలో వారి సేవలు మరువలేనివని తెలిపారు. ఐదురోజులు గడువు మాత్రమే పెరేడ్ శిక్షణఇస్తే ఎక్కడా పొరపాటు లేకుండా చాలాగొప్పగా చేసారని అబినందించారు. వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమం అనంతరం విధినిర్వహణలో ప్రతిభ కనబర్చిన హోంగార్డ్స్‌కి ప్రశంసపత్రాలను అందజేసి పెరేడ్ గ్రౌండ్‌లో శాంతికి చిహ్నంగా హెూంగార్డ్స్ విభాగానికి చిహ్నమైన పావురాలను ఎగురవేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పి ఓ.దిలీప్ కిరణ్, పార్వతీపురం ఎ ఎస్పి అంకిత సురాన, ఎఆర్ డిఎస్పీ థామస్‌రెడ్డి, ఎస్.బి సిఐ రంగనాథం, సోషల్ మీడియా సిఐ శ్రీనివాసరావు, పార్వతీపురం సిఐ మురళి, రూరల్ సిఐ గోవిందరావు, ఆర్‌ఐలు శ్రీరాములు, శ్రీనివాసరావు, నాయుడు, ఎస్సైలు, ఆర్‌ఎస్సైలు ఇతర పోలీసు అధికారులు, హెూంగార్డు కుటుంబాలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో అన్ని భూసమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం : భూవివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసామని పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర తెలిపారు. శుక్రవారం మండలంలోని జానుమల్లువలస గ్రామంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సును ఆయన ప్రారంభించారు. భూ వివాదాలను తగ్గించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రామ, మండలస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి 22ఏ, ఫ్రీ హెూల్డ్, భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులను ఈ సదస్సులో అధికారులు స్వీకరిస్తారని వాటిని పరిష్కారం చేస్తారని తెలిపారు. ప్రతి రైతుకు ఉండే సమస్యలను దీని ద్వారా పరిష్కారం చేస్తామని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి కూడా తీసుకురావాలన్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణాకర్, బిజెపి జిల్లాఅధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు,టీడీపి నాయకులు రౌతు వేణుగోపాల నాయుడు, గొట్టాపు వెంకట నాయుడు, బలగ ధనంజయనాయుడు, కండ్యాన రవీంద్రనాయుడు, నారాయణరావు, యాళ్ల రామినాయుడు,బొన్నాడ సత్యనారాయణ, కొట్నాన రామకృష్ణ నాయుడు, తెంటు రామారావు, సాయి, బోగి శంకరరావు, యాంద్రాపు ప్రసాదరావు,రెడ్డి సింహాచలంనాయుడు, వంజరాపు గుంపస్వామి నాయుడు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్రకు గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-సీతంపేట: యువత అవకాశాలను అంది పుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. అగ్ని వీర్ ఉద్యోగ అవకాశాలపై ఎయిర్ ఫోర్స్ సౌజన్యంతో సీతంపేట గురుకులంలో యువతకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ఉద్యోగాలతో పాటు ఎయిర్ ఫోర్స్, నేవీ, ఆర్మీ వంటి రక్షణ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, యువత వాటి పట్ల అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని తద్వారా సంబంధిత కోర్సుల్లో చేరి నైపుణ్యం సాధించాలని ఆయన సూచించారు. వైద్య, ఇంజనీరింగ్, శాస్త్ర రంగం, సాఫ్ట్వేర్, ఫార్మసీ, రక్షణ రంగం తదితర ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తదితర సంస్థలు పరీక్షలు నిర్వహించి ఉన్నత హెూదాల్లో నియామకాలు చేపడతామని తెలిపారు. వాటిలో ప్రతిభ కొలమానంగా ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. అగ్ని వీర్ వంటి రంగాల్లో ప్రవేశించడం వలన మంచి భవిష్యత్తు ఉంటుందని, కుటుంబానికి సైతం చక్కటి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఎయిర్ ఫోర్స్ ప్రతినిధులు లెఫ్టినెంట్ సందీప్ మాట్లాడుతూ ఎయిర్ ఫోర్స్ లో వివిధ విభాగాలు ఉన్నాయని చెప్పారు. వైద్య విభాగం, ఇంజినీరింగ్, రక్షణ తదితర విభాగాల్లో అద్భుత అవకాశం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎయిర్ ఫోర్స్ ప్రతినిధులు లెఫ్టినెంట్ సందీప్, ఝూట్, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణ మోహన్, ప్రత్యేక అధికారి ఎం డి గాయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అవార్డును అందుకున్న రావాడ వేదశ్రీ

విశాలాంధ్ర-పార్వతీపురం : రైతు ఉత్పాదక సంస్థలు - రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి ఒకమంచి మార్గం అనే అంశం మీద ఆంధ్రప్రదేశ్‌లో కిస్సాన్ సువిదా రైతు ఉత్పాదక సంస్థ యొక్క కేస్ స్టడీ నివేదికకుగాను ఒరిస్సా యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ టెక్నాలజీ నుండి రావాడ వేదశ్రీ డాక్టరేట్ పొందారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన భువనేశ్వర్‌లో జరిగిన పట్టాప్రధాన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టాతీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. ఈపరిశోధన వ్యాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సంస్థల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి ఉపయోగపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. డాక్టరేట్ పొందిన వేదశ్రీ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రావాడ అప్పలనాయుడు కుమార్తె కావడంతో రావాడ వేదశ్రీని ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అభినందిస్తున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి : ఎంఎల్ఏ విజయ్‌చంద్ర

విశాలాంధ్ర -సీతానగరం : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సందర్భంగా వర్ధంతి సందర్భంగా రేపటివలస గ్రామంలో డాక్టరు బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, పార్వతీపురం సబ్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాత్సవలు పూలమాలలు వేసి నివాళులర్పించి, అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ ఎంపీడీవో త్రివిక్రమరావు తహ శీల్దార్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై గిరిజన రైతులు ఆశక్తి పెంచుకోవాలి

ఏజెన్సీలో గాయాల సాగుకు ప్రోత్సాహం... ఉద్యాన శాఖ అధికారి గిరిజ

విశాలాంధ్ర-కురుపాం : ఏజెన్సీ ప్రాంతంలో కూరగాయలు సాగు కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విదాలుగా ప్రోత్సాహిస్తుందని గిరిజన రైతాంగం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఉద్యానవన శాఖ అధికారి గిరిజా రాణి కోరారు. శుక్రవారం అధునాతన యాజమాన్య పద్ధతులు లో కూరగాయలు సాగుపై అవగాహన కల్పించారు. మండలం లోని బియ్యాల వలస పంచాయితీ లోని దురిబిలి , సూర్య నగర్ గ్రామాలకు చెందిన 30 మంది రైతులకు ఉద్యానవన శాఖాధికారి గిరిజ ఆధ్వర్యంలో మన్యం ప్రగతి రైతు ఉత్పత్తి దారుల సంఘం సబ్యులకు జియ్యమ్మవలస మండలంలో పరజపాడు, సింగనాపురం గ్రామాల్లో కూర గాయలు పండించే రైతులు వీరికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా టమాటా, వంగ, కాకర, క్యాబేజీ వంటి పంటల సాగు మరియు సాంకేతిక పరమైన పరిజ్ఞానంపై సూచించారు. అంతర పంటల ద్వారా అధిక ఆదాయం పొందవచ్చు అని ఉద్యానశాఖ అధికారి గిరిజ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో కూర గాయాల సాగుకు ప్రోత్సహిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, ఉద్యాన శాఖ సిబ్బంది చందు, ఆదర్శ రైతు పరమేష్‌నాయుడు పాల్గొన్నారు.

వీడీవీకేలు బలోపేతం చెయ్యాలి

డిఆర్‌డిఏ ఇన్‌ఛార్జ్ పిడి వై.సత్యంనాయుడు

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో ఉన్న వన్ ధన్ వికాస కేంద్రాలు బలోపేతం చెయ్యాలనీ మన్యం జిల్లా డి ఆర్ డి ఏ పీడీ వై. సత్యం నాయుడు అన్నారు. శుక్రవారం పాచిపెంట వెలుగు కార్యాలయంలో సీసీ లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏడు వన్ దన్ వికాస కేంద్రాలు ద్వారా గిరిజన మహిళకు జీవనోపాధి కోసం శిక్షణలు ఇప్పించాలని కోరారు. అలాగే మహిళలు సంఘాలు తీసుకొన్న అప్పులు కచ్చితంగా జీవనోపాధి కోసం వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ ఏపీఎం శివిన్నాయుడు సీసీలు పాల్గొన్నారు.

బి.జె పురం ఉన్నత పాఠశాలను ఎంపీడీఓ సందర్శన

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: మండలంలోని బి.జె పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంపిడిఓ శంబంగి రమేష్ సందర్శించారు. ముందుగా 10వ తరగతి విద్యార్థులతో అయన శనివారం జరగబోయే మెగా పేరెంట్ టీచర్ డే కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతీ విద్యార్థి పేరెంట్స్ హాజరయ్యే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను, హెల్త్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని చెప్పిన ఆయన అనంతరం విద్యార్థులు తయారు చేసే ఆహ్వాన పత్రికలను తయారు చేసిన విధానం చూసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ చర్చలతో సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం కొనసాగించకుండా బెదిరింపులకు దిగడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. ఎంపి, ఎమ్మెల్యేల జీతాలు పెంచుకుంటారు, భద్రత కోరుకుని ఒకసారి ఎన్నికైన వారికి జీవితాంతం పెన్షన్ తీసుకుంటారు. అదే ఉద్యోగ భద్రత ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు అడిగితే ఇవ్వరు, కనీస వేతనం ఇవ్వరు ఎందుకని అని ప్రశ్నించారు. బెదిరింపులు మానుకుని సమస్యలు పరిస్కారం చేయటానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గిరిజన గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు వారి న్యాయమైన పోరాటాలకు, గిరిజన, ప్రజా, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక సంఘాల మద్దతు ఉందని అన్నారు.

మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా పోస్టర్లు

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి , పెగ చుట్టుపక్కల గ్రామాల్లో మావోయిస్టులు నవంబర్ 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాలకు వ్యతిరేకంగా, మావోయిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అల్లూరి ఆదివాసి యువజన సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం లోనే గిరిజన యువకులు పోస్టర్లు అంటించారు. అమాయక గిరిజనులను ఇన్ఫార్మర్ నెపంతో చంపుతున్నారని, బస్సులను దహనం చేసి మాకు రవాణా సదుపాయం లేకుండా చేస్తున్నారని, ఎవరికోసం ఈ మావోయిస్టు వారోత్సవాలు అని ఏడుగురాళ్లపల్లి శుక్రవారం సంత లో కూడా స్థానిక గిరిజన గ్రామస్తులు మావోయిస్టు వారోత్సవాలను వ్యతిరేకిస్తూ , మావోయిస్టులకు వ్యతిరేకంగా స్లొగన్స్ ఇస్తూ, ర్యాలీ నిర్వహించారు.

గురుకుల టీచర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

గిరిజన విద్యార్థుల చదువులు కాపాడాలి : సిపిఎం

విశాలాంధ్ర-చింతూరు : గిరిజన రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ టీచర్స్ వారి సమస్యలు పరిష్కారం చేయాలని గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నారని, దానితో ఆ పాఠశాల కళాశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు చదువులు పాడైపోతున్నాయని ప్రభుత్వం తక్షణమే గురుకుల టీచర్ల పట్ల నిర్లక్ష్యం వీడి వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం దిశగా ఆలోచన చేసి,గిరిజన విద్యార్థుల చదువులు, వారి భవిష్యత్తు కాపాడాలని చింతూరు సిపిఎం పార్టీ మండల కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఎర్రంపేట, కోతుల గుట్ట గిరిజన గురుకుల పాఠశాల,కళాశాలలో ఈ నాలుగు మండలాల సంబంధించినటువంటి గిరిజన విద్యార్థుల చదువును అభ్యసిస్తున్నారని అన్నారు. ఈ విద్యాసంస్థల్లో ఉన్న టీచింగ్ సిబ్బందిలో ఒక ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ మినహాయించి మిగతా అందరూ అవుట్సోర్సింగ్ లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వీరికి అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వారితో సమానంగా వేతనాలు లేవని దానితో వారితో పాటు సమానంగా పనిచేస్తున్న తమకు సమాన వేతనాలు ఇవ్వాలని గత 20 రోజుల నుండి ఈ సిబ్బంది సమ్మె చేస్తున్నారని అన్నారు. శ్రమదోపిడి విపరీతంగా చేస్తూ పాలకుల మారుతున్న వీరి జీవితాలు మాత్రం మారడం లేదని ఉన్నత న్యాయస్థానాలు కూడా సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని తీర్పులిస్తున్న ప్రభుత్వాలు వాటిని బేకాతరు చేస్తున్నాయని విమర్శించారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు సిలబస్ లు పూర్తి కాక వారి చదువులు నష్టపోతున్నారని ప్రభుత్వం విద్యారంగం పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఒక పక్క గురుకుల విద్యాసంస్థల్లో టీచర్లు లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతు ఉంటే మెగా పేరెంట్స్ మీటింగ్ పెట్టి విద్యార్థుల చదువు ల పైన తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్తారని దుయ్యాబట్టారు . మెగా పేరెంట్స్ మీటింగ్ లలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థుల చదువుల పరిస్థితిపై ప్రభుత్వాలను, అధికారులను ప్రశ్నించాలని తెలియజేశారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న సిబ్బందికి షో కాజ్ నోటీసులు ఇచ్చి బెదిరించడం ప్రభుత్వానికి సరైనది కాదని, ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన కార్మికులు ఉద్యోగుల పట్ల ప్రభుత్వ తీరు మారడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ టీచింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ వ్యవస్థలోకి మార్చి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును వారి చదువులను కాపాడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు సీసం సురేష్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, పోడియం లక్ష్మణ్, పత్రా రమేష్,బిరబోయిన దిలీప్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయడంలో ప్రభుత్వం విఫలం

- ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు వైసిపి సిద్ధం
- మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఉచిత హామీలు నెరవేర్చటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు వైసిపి సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే అలజంగి.జోగారావు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతిని పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించడం చాలా సంతోషదాయకమని తెలుపుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో అంబేద్కర్ చూపిన దారిలో రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యతనిస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా పేద బడుగు బలహీన వర్గాలతో పాటు నిమ్న జాతులు మరియు అట్టడుగు వర్గాలు అందరికీ కూడా సమాన అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా డైవర్స్ రాజకీయాలతో కాలం వెళ్లదీస్తున్న ఈ ప్రభుత్వం తక్షణం రైతన్నలకు 20,000 పెట్టుబడి సాయం అలానే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, మహిళలకు ఇచ్చిన హామీలతోపాటు అనేక హామీలు నెరవేర్చాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తూ ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు వైసిపి సిద్ధంగా ఉందని అందులో భాగంగానే ఈనెల 11వ తేదీన రైతన్నలకు ఇస్తామన్న 20,000 తక్షణం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ల వద్ద రైతన్నలతో కలిసి ధర్నా కార్యక్రమాలు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై చేస్తున్న దాడులను ఆపాలని, ప్రజాస్వామ్యానికి కట్టుబడి ప్రజలకు ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ ఎంపీపీలు జగన్నాథరావు, బి రవికుమార్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, సీనియర్ నాయకులు గురు రాజు, గొర్లి మాధవరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వేశెట్టి శ్రీనివాసరావు, వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గిరిజన అభివృద్ధికి పెద్ద పీట

- మాదక ద్రవ్యాల అనర్థాలు వివరించాలి
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-సీతంపేట : మాదక ద్రవ్యాల అనర్థాలు వివరించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలో ప్రగతిపై ఐటిడిఏ సమావేశ మందిరంలో మంత్రి శుక్రవారం సమీక్షించారు. విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలకు విద్య దోహదం చేయాలని అన్నారు. వసతి గృహాల్లో భోజనం చక్కగా ఉండాలని స్పష్టం చేశారు. కాస్మోటిక్స్ విద్యార్థులకు నేరుగా ఇవ్వాలని ముఖ్య మంత్రి ఆదేశించారని చెప్పారు. దుప్పటి, కంచం, గ్లాసు, పెట్టెను ఇవ్వడం జరుగుతోందని ఆమె చెప్పారు. విద్యార్థుల ఫోన్‌ల వినియోగంపై దృష్టి సారించాలని ఆమె ఆదేశించారు. మాదక ద్రవ్యాలు వినియోగంపైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు వేతనాలను గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పెంచారని, వాటిని తొలగించుటకు ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. మగ పిల్లలకు మంచి నైతిక విలువలు నేర్పాలని ఆమె సూచించారు. వసతి గృహాలు, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆమె ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో 2 వేల రహదారులు నిర్మించుటకు రూ.2,500 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాలని, ప్రతి ప్రాంతంలో రహదారులు వేయాలని ఆమె చెప్పారు. గిరిజన ప్రాంతాలకు అవసరం మేరకు ఫీడర్ అంబులెన్స్‌లు ఇస్తామని తెలిపారు. ప్రతి వసతి గృహానికి ఏఎన్ఎంను త్వరలో నియమిస్తామని, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించనున్నామని తెలిపారు. అత్యవసర పనులను గుర్తించి వాటికి అంచనాలు తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారి రమాదేవి ఆదేశించారు. రహదారులు లేని ఆవాసాలకు ముందుగా రహదారులు వేయాలని ఆమె అన్నారు. తాగునీరు లేని గ్రామాలు ఉండరాదని ఆమె స్పష్టం చేశారు. వన్ ధన్ వికాస్ కేంద్రాలు (వి డి వి కె)లను బలోపేతం చేయాలని ఆమె ఆదేశించారు. గిరిజనులకు ట్రైకార్ రుణాలు మంజూరు చేస్తామని ఆమె తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులకు గురికారదని ఆమె అన్నారు. కొంతమంది పనితీరుపై ఆరోపణలు వస్తున్నాయని, వాటిని సరిదిద్దుకుని పనిచేయాలని అన్నారు. ఎక్కడా అలసత్వం ఉండరాదని స్పష్టం చేశారు. విశాఖపట్నంను విద్యా హబ్‌గా చేయాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని తెలిపారు. యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తున్నామని, డిఎస్సి కోచింగ్‌కు దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ సీతంపేట ఏరియా ఆసుపత్రిలో అనస్థీషియా వైద్యులు అవసరం ఉందని అన్నారు. గిరిశిఖర గ్రామాలకు రక్షణ గోడలు అవసరమని ఆయన చెప్పారు. సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సంపూర్ణ విద్యా వికాసం కలిగే విధంగా పాఠశాలల్లో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి పాఠశాలకు దత్తత అధికారిని నియమించామని అన్నారు. గ్రంథాలయాలు ఏర్పాటు చేశామని, ఆశ్రమ పాఠశాలలలో పామాయిల్ వినియోగం నిషేధించామని చెప్పారు. మెలియాపుట్టి ఏకలవ్య మోడల్ పాఠశాలకు రూ.2.50 కోట్లతో ప్రహరీ గోడను మంజూరు చేశామని, భామిని ఏకలవ్య మోడల్ పాఠశాలకు ప్రహరికి ప్రతిపాదన చేశామని చెప్పారు. అనంతరం ఎన్టీఆర్ పార్కులో మంత్రి ఎమ్మెల్యే విఓ చేప పిల్లలను విడిచిపెట్టారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జి చినబాబు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎం అన్నా దొర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలి

ఏటిడబ్ల్యూ సురేష్‌బాబు

విశాలాంధ్ర-కొమరాడ : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సురేష్ బాబు అన్నారు. శుక్రవారం నాగావళి నది ఆవల ఉన్న కెమిశిల ఆశ్రమ పాఠశాల, పలు జిపిఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో ఉన్న స్టాక్ రికార్డులను మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం ప్రతివిద్యార్థిని విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. అలాగే నేడు జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ ను విజయవంతం చేసే విధంగా ఉపాధ్యాయులంతా కృషి చేయాలని అన్నారు. పిల్లలకు పెట్టే భోజనాన్ని నాణ్యతంగా రుచికరంగా ఉండాలంటూ ఆయన ఆదేశించారు పిల్లల ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించి ఆయన అన్నారు అనంతరం జిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయులు వ్యక్తిగత కారణంగా సెలవు పెట్టడంపై అక్కడ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎవరూ లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

భావి సత్యనారాయణను టిడిపి నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట కాలని గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బావి సత్యనారాయణకు ఇటీవల హైదరాబాదు లో బై పాస్ సర్జరీ చికిత్స చేయించుకుని తన స్వగృహానికి వచ్చిన సమాచారము తెలుసుకునిన మండల టీడీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి, బైపాస్ సర్జరీ, ఆరోగ్యం, యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, బీరక ప్రకాశరావు, బొర్రా దుర్గారావు, ఐటీడీపీ కన్వీనర్ సిద్దు, శేఖర్, శంకర్, బీజేపీ నేత రాజు తదితరులు పాల్గోన్నారు.

పరిసర పరిశుభ్రత, శ్రమదానంపై ప్రజలను అవగాహన పరచాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-గంగవరం : ప్రభుత్వం చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో పీజీ రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ప్రాంగణం లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, శ్రమదానం కార్యక్రమాలపై ప్రజలను అవగాహన పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఆయన అన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ మండల హేమాధురి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వి విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, వెలుగు సీసీలుపాల్గొన్నారు.

చినజీయర్ స్వామికి శ్రీలక్ష్మీనరసింహస్వామి చిత్రపటం అందజేసిన శ్రీనివాసాచార్యులు

విశాలాంధ్ర-సీతానగరం : బొబ్బిలిలో శ్రీరామపాదుకపట్టాభిషేక కార్యక్రమానికి విచ్చేసిన చినజీయర్ స్వామివారికి సీతానగరం శ్రీలక్ష్మీనరసింహస్వామి శ్రీవేణుగోపాలస్వామి ఆలయఅర్చకులు పిసపాటి శ్రీనివాసచార్యులు, రామానుజాచార్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వారిఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు. అవకాశం ఉండి సమయంఉంటే ఒకసారి సీతానగరం విచ్చేసి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని దర్శించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సీతానగరం మండలం నుండి పెద్దఎత్తున నాయకులు, భక్తులు, రాజులఅభిమానులు శుక్రవారం ఉదయం నిర్వహించిన చిన్నజీయర్ స్వామి చేతులమీదుగా నిర్వహించిన తీర్థ ప్రసాద కార్యక్రమానికి, సాయంత్రం రాజా కళాశాలలో నిర్వహించిన పట్టాభిషేక కార్యక్రమానికి తరలి వెళ్లి ఆయన ఆశీస్సులు అందుకున్నారు.

7న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం : ఎంఈఓ చంద్రశేఖరరావు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం ఈనెల ఏడవ తేదీన ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నామని ఎంఈఓ చంద్రశేఖర రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ మీట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పేరెంట్స్ టీచర్ల మీట్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలపై చర్చించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు మెగా మీట్ కు హాజరు కావాలని పిలుపునిచ్చారు. విద్యావ్యవస్థలో విద్య ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేసి తల్లిదండ్రులకు పంపించడం జరుగుతుందని చెప్పారు. పేరెంట్స్ టీచర్ల మీటింగ్ లో ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తల్లిదండ్రులకు వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ రాజు, ఎంఈఓ చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సర్వేలు పక్కగా చేపట్టాలి : డా. జగన్మోహన్, డా. రఘు

విశాలాంధ్ర-బెలగాం : హెల్త్ స్క్రీనింగ్, ఆరోగ్య సర్వేలు పక్కగా నిర్వహించాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డాక్టర్ పిఎల్. రఘుకుమార్ లు సూచించారు. సీతానగరం మండలం లచ్చయ్యపేట గ్రామాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి వారి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. టీకాలు, ఐరన్ ఫోలిక్ ఆసిడ్ సిరప్స్ సకాలంలో వేస్తున్నారా, పిల్లల్లో ఏవైనా అనారోగ్య సమస్యలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ ఆరోగ్య స్థితిని పరిశీలించి వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించారు. బరువు, బిపి తక్కువగా ఉండటాన్ని గమనించి తగు సూచనలు చేసారు. పోషకాహారం సరిగా తీసుకోకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని సూచిస్తూ వైద్య అంగన్వాడీ సిబ్బంది దగ్గరుండి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో బరువు తక్కువగా ఉన్న పిల్లవాణ్ణి గుర్తించి ఎన్ఆర్సిలో చేర్పేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలు పోషకాహారం పూర్తి స్థాయిలో తీసుకునేలా చూడాలన్నారు. చేతులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎన్సిడి సర్వే, అంగన్వాడీ హెల్త్ స్క్రీనింగ్ ఆరోగ్య సర్వే ఏ మేరకు పూర్తి చేశారని వైద్య సిబ్బందిని ఆరా తీసారు. క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంపొందించి కర పత్రికలను అందజేయాలన్నారు. కొత్తగా దీర్ఘ కాలిక రోగ లక్షణాలున్న వారిని ఎంత మందిని గుర్తించారని ఆరా తీశారు. హెల్త్ వెల్నెస్ కేంద్రంలో మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది ఎం. ఇందిర, పి. రమాదేవి, అంగన్వాడీ సిబ్బంది దాలమ్మ తదితరులు ఉన్నారు.

తాగునీటి పథకాలను సద్వినియోగం చేసుకోండి

రోడ్డు వీధిలో బోర్ నిర్మాణాన్ని ప్రారంభించిన జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : తాగునీటి పథకాలను (బోర్లను) సద్వినియోగం చేసుకొని గిరిజనులు రుగ్మతలకు దూరంగా ఉండాలని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. కొమ్మంగి పంచాయతీ రవ్ రింతాడ రోడ్డు వీధిలో జిల్లా పరిషత్తు నిధులతో మంచినీటి బోరు నిర్మాణానికి శుక్రవారం ఆ పంచాయతీ సర్పంచ్ పాంగి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జర్త రూతు లతో కలిసి కొబ్బరికాయ కొట్టి ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మంచినీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకువెళ్లగా ఆమె వెంటనే స్పందించి చింతపల్లి మండలానికి సుమారు 15 బోర్లు మంజూరు చేశారన్నారు. ఈ బోర్లన్నీ 10,15 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ఇవి పూర్తయితే మండలంలో మంచినీటి ఎద్దడి కొంతైనా తీరుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే స్పందించి మంచినీటి బోర్లు మంజూరు చేసిన చైర్ పర్సన్ సుభద్రకు మండల ప్రజా ప్రతినిధుల, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ పాంగి గణబాబు, వైస్ సర్పంచ్ లకే సత్యనారాయణ, మాజీ వైస్ సర్పంచు రామకృష్ణ, వార్డ్ సభ్యులు చల్లంగి మరియమ్మ, చిలకమ్మా, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మండల ఫెలోషిప్ ఐక్య క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-హుకుంపేట : ఘనంగా మండల ఫెలోషిప్ ఐక్య క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా క్రీస్తు జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ఆరు మండలాల నుంచి భారీగా దైవ సేవకులు తరలివచ్చారు. ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కటింగ్ చేసి కొవ్వొత్తులను వెలిగించారు. సభా అధ్యక్షులు ఫెలోషిప్ కార్యదర్శి కె.వి సుధాకర్ ఆధ్వర్యంలో హుకుంపేట మండల ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దైవ వర్తమానికులు అంజూరీ ఫిలిప్ తిమోతి మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువారు ఈ లోకానికి మానవ అవతారం ఎత్తి ఆసియా ఖండంలో పుట్టినరోజు శుభ సందర్భంగా సర్వలోకమంతట ఈ వేడుకలు నిర్వహిస్తారు అన్నారు. ఏసుక్రీస్తును హృదయాలలో ఆహ్వానించుటయే నిజమైన క్రిస్మస్ అని దైవ సందేశాన్ని అందించారు. ఎదుటివారిని చూపగలిగే ప్రేమ, దయ, మంచి మనసు కలిగి ఉండాలన్నారు. నలుగురిని ప్రేమను పంచి తోటి వారిని సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ అన్నారు. అనంతరం నాయకులు బత్తిరి రవిప్రసాద్ దైవ సేవకులను రగులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు కొర్ర ప్రేమ్ కుమార్,అరుకు నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు జేమ్స్ మోజెష్, 6 మండల ముఖ్య దైవ సేవకులు హుకుంపేట మండల దైవ సేవకులు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల వివరాలు నమోదు ప్రారంభం

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సర్వే ను ప్రారంభించినట్లు అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ తెలిపారు. మండలంలో సచివాలయ పరిధిలో ప్రతి వర్తక వ్యాపారాల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి భవిష్యత్తులో వారిని ఏవిధంగా ప్రోత్సహించాలో అనే అంశంపై ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నమన్నారు. వ్యాపారాలు చేస్తున్న వారి ప్రస్తుత స్థితి గుర్తించి ఇప్పటివరకు ఏమైనా రుణాలు పొంది ఉన్నారా వ్యాపారంకి ఎంత పెట్టుబడి పెట్టారు. ఎటువంటి వస్తువులు అమ్ముతున్నారు? ప్రభుత్వం నుంచి ఏమైనా ఆర్థిక సహాయం కోరుతున్నారా అనే అవసరాలపై ఈ సర్వేలో సచివాలయాల ద్వారా నమోదు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం నాడు అన్ని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం జరుగుతుందని అందులో భాగంగా పాఠశాలలో కల్పించిన వసతులపై తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఉన్న ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమంలో జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం సామరస్యంగా నిర్వహించుటలో ప్రత్యేక అధికారులు బాధ్యత వహించాలని ఆదేశించారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నేలవేణి ఎంపీడీవో ఏవివి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిఆర్ డిపో కొత్త భవనం మంజూరు చేయాలి : మంత్రికి వినతి

విశాలాంధ్ర-జీకే వీధి : పాడేరు నియోజకవర్గంనికి తొలిసారిగా వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు జనసేన పార్టీ పాడేరు నియోజవర్గ జిల్లా ఇన్చార్జి ఒంపూరు గంగులయ్య సమక్షంలోజీకే వీధి మండలం పెదవలస పంచాయతీ కూటమి నాయకులు సర్పంచ్ పాంగి కృష్ణారావు , వైస్ ఎంపీపీ చప్పగిడ్డ ఆనందరావు, వసపరీ ప్రసాద, మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రంపులు డిఆర్ డిపో శిథిలావస్థకు చేరిందని దీనిని కొత్త డిఆర్ డిపో భవనాలు మంజూరు చేయవలసిందిగా అలాగే పంచాయతీలో డ్రైనేజీ, సిసి రోడ్లు, రహదారులు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవంశీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాసూరి ప్రసాద్ వార్డ్ మెంబర్ దొరబాబు సంకట పంచాయతీ బాలు పాల్గొన్నారు.

రైతు సేవ కేంద్రాలను పశు సంవర్ధక శాఖ తనిఖీ

విశాలాంధ్ర-గంగవరం : మండలంలోని కొత్తాడ, గంగవరంలో గల రైతు సేవా కేంద్రాలను డివిజనల్ పశుగణన అధికారి, పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ అహ్మద్ షరీఫ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే21వ పశుగణనకు రైతులు సహకరించాలని పశు సంవర్ధకశాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. పశుగణనలో భాగంగా గంగ వరం మండలంలో కొత్తాడ, గంగవరం రైతు సేవా కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేసారు. పశుగణనలో పశుసంవర్ధక సిబ్బంది ప్రతీ ఇంటికి వచ్చి పశు వివరాలను సేకరిస్తారని వారికీ వివరాలను తెల పాలని ఆయన అన్నారు. గంగవరం, కొత్తాడ సిబ్బంది సేకరించిన పశుగణన గృహాలు పరిశీలించి, తగు సూచనలు చేశారు అయన వెంట నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి పరిశిక. అప్పన్నబాబు, వెటర్నరీ అసిస్టెంట్ నాగేశ్వరరావు ఉన్నారు.

ఘనంగా నాగమ్మ అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర-వై.రామవరం : స్థానిక శ్రీశ్రీశ్రీ గణపతి వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యే స్వామి ఆలయం లో నాగమ్మ అమ్మవారి ఊరేగింపు ను శుక్రవారం భక్తులు ఘనంగా ఊరేగించారు. సుబ్రమన్యే శ్వర స్వామి కళ్యాణం శనివారం నిర్వహిస్తున్నందున ఈ ఊరేగింపు జరిపినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

బాల్య వివాహాలు నిర్మూలనపై ర్యాలీ

విశాలాంధ్ర-వై.రామవరం : బాల్య వివాహాలు నిర్మూలనపై శుక్రవారం వై.రామవరం లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. బాల్యం ఎంతో విలువైన దాని ఉన్నత స్థానాలకు ఎదిగే సమయంలో బాల్య వివాహాలు తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి అన్నారు. కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న,అంగన్వాడీ, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఎస్ఐ పి.నారాయణరావు

విశాలాంధ్ర-కురుపాం : వాహనదారులు ఆర్టిఏ నిబంధనలు ,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కురుపాం ఎస్ఐ పి.నారాయణ రావు సూచించారు. శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా వాహనాలు రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించారు. ధ్రువీకరణ పత్రాలు లేనివారికి అపరాధ రుసుము విధించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. పెద్ద వాహనాలు నడిపే వారు విధిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉంటూ సీటు బెల్ట్ ధరించాలని ఆదేశించారు. ఎఎస్ఐ నర్సింహులు ,హెచ్ సి దొర తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-అనంతగిరి : టోకూరు పంచాయతీ పూలుగుడ గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ గ్రామ పంచాయతీ మాన్సి సంస్థ సంయుక్తంగా సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టోకూరు సీపీఎం సర్పంచ్ కిల్లో మోస్య హజరై మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల గిరిజన ప్రాంతాల్లో రక్త హీనత వచ్చి చనిపోతున్నారని అన్నారు పెళ్లి వయసు అమ్మాయికి 21 అబ్బాయి కి 25 సంవత్సరాల నిండిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని కోరారు ఐసిడిఎస్ సుప్పర్ వైజర్ శాంతి ప్రియ పంచాయతీ కార్యదర్శి సైలుజ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక అవగాహన కల్పించిన గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిపారు చట్ట రీత్యా నేరం అన్నారు చదువు తర్వాత పెళ్లి చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గెమ్మెల నర్సన్న ఎఎం అమ్మలు మహిళ సంక్షేమ అధికారి సునిత అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పాడిలో సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-దుమ్రిగూడ: మండలంలోని కితలంగి పంచాయతీ పాడి గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఆ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ ఇంటింటికెల్లి గిరిజన కుటుంబాల చెంతకెల్లి సభ్యత్వ నమోదును చేయించారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పార్టీ కట్టుబడి పని చేస్తోందన్నారు. పార్టీకి వెన్నంటి ఉండే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారంతో సభ్యత్వం పొందిన కార్యకర్తలకు బీమా సౌకర్యాన్ని కల్పించి అభయమిచ్చారని ఆయన పేర్కొన్నారు గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతురాజు, మాజీ ఉప సర్పంచి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-చింతపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలిటెక్నిక్ ఆర్గానిక్ ఫార్మింగ్ వద్ద పరిశోధనా స్థానం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ బయ్యపు రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి బాల హుస్సేన్ రెడ్డి, శాస్త్రవేత్తలు బి.ఎన్ సందీప్ నాయక్, జోగారావు, నాన్ టీచింగ్ సిబ్బంది, పాలిటెక్నిక్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : రాజ్యాంగ నిర్మాత డా॥అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేట లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నత కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాల కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన సమాజం కోసం చేసిన అపూర్వ కృషికి, ప్రజలకు సాధించిన అద్భుత సాధనలకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఆయన ఆశయాల అనుసరణలో, సమాజంలో సమానత్వం మరియు న్యాయం సాధించేందుకు మనందరం కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ చిన్నారావు గిరిజన సంఘ నాయకులు, పీ లక్ష్మయ్య, నాగేశ్వరరావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

అని స్థానిక జడ్పీటీసీ పోతురాజు బాలయ్య అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఎంపిడిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి తో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఎంపీడీవో, మండల పరిషత్, సచివాలయం సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులతో కలసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంతటి మహా వ్యక్తికి నివాళులు అర్పించు కోవడం కూడా అదృష్టమే అన్నారు. ఆయన ఆశయాలను సాధించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

బెలగాం : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ ఉపాధ్యక్షులు గంధారపు శ్రీనివాసరావు (శ్రీను) అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పార్వతీపురం (బెలగాం) రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహౌన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ పార్వతీపురం బ్రాంచ్ కోశాధికారి టి. శ్రీనివాసు, పార్వతీపురం రైల్వేస్టేషన్ సూపరెంటెండెంట్ పి. శ్రీనివాసరావు, పార్వతీపురం జీఆర్పి

హెడ్ కానిస్టేబుల్ రత్నాకర్, జెఈ ఉదయ్ కిరణ్, టెలికాక్ ఎస్&టి స్టాఫ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జి.మడుగుల : అంబెద్కర్ వర్ధంతిని స్థానిక

సచివాలయంలో శుక్రవారం నిర్వహించారు. అంబెద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సర్పంచ్ రాంబాబు తెలిపారు. అంబెద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి రవిశాస్త్రి, వెల్ఫేర్ అసిస్టెంట్ తరుణ్ కుమార్, మహిళ పోలీసు ఉషశ్రీ, డిజిటల్ అసిస్టెంట్ చిన్నతల్లి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వెంకట్, మూర్తి, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని చరిత్ర విభాగం, రాజనీతి శాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా విభాగం (యన్.యస్.యస్) అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసారన్నారు. బాల్యంలో అడుగడుగునా అవమానాలను, పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయం కృషితో, స్వీయ ప్రతిభతో ఎంతో ఎత్తుకు ఎదిగా రన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి యస్.అప్పనమ్మ మాట్లాడుతూ రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షునిగా ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు యన్.

రమేష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు గాంచిన గొప్ప జ్ఞానం ఉన్న వ్యక్తి అని శ్లాఘించారు. చరిత్ర విభాగాధిపతి బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశం 1956 డిసెంబర్ 6వ తేదిన ఒక గొప్ప రాజనతిజ్ఞుడ్ని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమనికి వైస్ ప్రిన్సిపాల్ యమ్.శేఖర్, అధ్యాపకులు జి.వెంకటరావు, ఆర్.సిహెచ్. నాగేశ్వరావు, కె.శైలజ, జి.హారతి, యస్.అప్పనమ్మ, కె.శకుంతల, కె.శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి జి.సాయికుమార్ ఆర్. మౌనిక, పి.సుభద్ర తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లిలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి నీ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మన్యం కవి నూనె రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసారన్నారు. బాల్యంలో అడుగడుగునా అవమానాలను, పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయం కృషితో, స్వీయ ప్రతిభతో ఎంతో ఎత్తుకు ఎదిగారన్నారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షునిగా ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు గాంచిన గొప్ప జ్ఞానం ఉన్న వ్యక్తి అని శ్లాఘించారు. భారత దేశం 1956 డిసెంబర్ 6వ తేదిన ఒక గొప్ప రాజనతిజ్ఞుడ్ని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమం లో చీమల అర్జున్, మాచర్ల రుషి,చీమల భవాని శంకర్, నూనె రవీంద్ర, చీమల కృష్ణార్జునరావు, వరకా శ్రవణ్, మాచర్ల నరేష్, నాగు, తదితరులు పాల్గొన్నారు.

35

సీతానగరం : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సందర్భంగా

వర్ధంతి సందర్భంగా చినబోగిలి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చింతాడ దీన కుమార్, పెదభోగిలి మేజర్ పంచాయతీ సర్పంచ్ జొన్నాడ తేరేజమ్ములు, పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ప్రైవేట్ పాఠశాల బస్సు బోల్తా

క్లీనర్ మృతి, ముగ్గురికి స్వల్ప గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం (బెలగాం) బంగారమ్మ కాలనీ దాటిన తరువాత ఒక ప్రైవేట్ పాఠశాల బస్సు బోల్తా పడి క్లీనర్ పెంకి మురళీ(26) మృతి చెందగా ముగ్గురకు స్వల్ప గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం పాఠశాల నుండి పిల్లలను ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామం వైపు బస్సు వెళ్తుండగా బెలగాం శివారున జంఝావతి కాలువ బ్రిడ్జి సమీపంలో గల మలుపు తిరుగుతుండగా బస్సు బోల్తాపడింది. దీనితో బస్ క్లీనర్ అదే బస్సు క్రిందపడి మృతి చెందాడు. ఈ ఘటనలో 2వ తరగతి చదువుతున్న విద్యార్థిని నిస్మితకు తీవ్ర గాయాలు అయ్యాయి. 8వ తరగతి చదువుతున్న ప్రవళికకు, 5వ తరగతి చదువుతున్న ఓంకార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ తోట రామకృష్ణ మద్యం మత్తులో వాహనాన్ని నడపడమే కారణమని నిర్ధారించామని, మురళీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించనట్లు తెలిపారు. ఈ ఘటనపై పార్వతీపురం రూరల్ ఎస్‌ఐ సంతోషిణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతునికి తల్లితండ్రులు, ఒక తమ్ముడు వున్నారు. చేతికి అందివచ్చిన ఇంటి పెద్ద కుమారుడు ఇలా ప్రమాద మరణం చెందడంతో ఆ తల్లితండ్రుల రోదన వర్ణనాతీతం.

గురుకుల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు ముప్పు లేదు

గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ వద్ద ధర్నా చేస్తున్న గిరిజన సంక్షేమ ఔట్సోర్సింగ్ గురుకుల ఉపాధ్యాయ, అధ్యాపకులతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖాముఖి.ఉద్యోగాలకు ఎటువంటి డోకా లేదని స్పష్టం చేశారువనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయ, అధ్యాపకులను తొలగించేది లేదుడీఎస్సీ లో నియామకాలు చేపట్టినప్పటికీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారుజీతాల పెంపుపై చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సీతానగరం : భూసమస్యలు పరిష్కారానికి ఎన్‌డిఏ ఉమ్మడి ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, నేటినుండి జనవరి 8వరకు వీటిని నిర్వహిస్తున్నట్టు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం నాడుపార్వతీపురం నియోజకవర్గంలోని సీతానగరం మండలంలో తామరకండి పంచాయతీలో రేపటివలస రెవెన్యూగ్రామంలో రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 33రోజులు పాటు నిర్వహించే ఈరెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో పేరుకుపోయిన భూసమస్యలను పరిష్కరించుకోవడానికి దీనిని ఒక వరముగా ఎమ్మెల్యే తెలిపారు.గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని, గ్రామాల్లో ఎక్కువ సమస్యలు భూసమస్యలపైన వస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు గ్రామాల్లో రైతుల భూ సమస్యలు పరిష్కారానికి ఈ సదస్సులను ఏర్పాటు చేశారన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవలు ఈసదస్సులను అన్ని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించి అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. సదస్సులఆవశ్యకతను వివరించారు. గ్రామాల్లో ఉండే రెవిన్యూ వరమైన సమస్యలను భూపరమైన సమస్యలను దీని ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా షెడ్యూల్‌ను ఖరారు చేసి, గ్రామ, మండల స్థాయిలో పిటీషన్ల స్వీకరణ, పరిష్కార విధానాన్ని పర్యవేక్షించి సకాలంలో ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం, రెవెన్యూ సదస్సులు ప్రతిరోజు ఉదయం రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ సదస్సుల అవశ్యకతను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణాకర్, తహశీల్దార్ అల్లువాడ ఉమామహేశ్వరరావు, ఎంపిడిఓ పాండ్రంకి త్రివిక్రమరావు, సర్పంచ్ వెంకటనాయుడు, మండల టీడీపీ నేతలు సాల హరిగోపాల్, గొట్టాపు వెంకట నాయుడు, సబ్బాన శ్రీను, బలగ శ్రీనివాసరావు,సోమిరెడ్డి రమేష్, అల్లు రమేష్, గొల్లు వెంకటనాయుడు, సాదాపు తిరుపతి, లబ్బ శ్రీను, పులుగుమి సర్పంచ్ బేత వెంకటరమణ, బల్ల శివ, బోను శ్రీనివాసరావు, తదితరులతోపాటుతామరకండి సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో రచ్చబండకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామస్తులు తెలియజేసిన సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తానని తెలిపారు. పులగుమ్మికు రోడ్డుకూడా నిర్మించ చర్యలు తీసుకుంటానన్నారు.

కొమరాడ : భూ సమస్యలు, వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసామని మండల రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి ఏ రాజశేఖర్ రెడ్డి అన్నారు మొదటి రోజు నాగవల్లి ఆవల ఉన్న కెమిశేల గుణదతీలేసు పంచాయితీల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు రైతుల నుండి వివిధ భూ సమస్యలపై వినతులు స్వీకరించి రైతు సందస్సులో వచ్చిన ప్రతి ప్రతి రైతుకు రసీదును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూ వివాదాలను తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి 22%రా%, ఫ్రీ హెూల్డ్, భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులను ఈ సదస్సులో అధికారులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. భూసమస్యల పరిష్కారానికి ఎటువంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అక్రమణల్లో భూములు కోల్పోయిన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటూ న్యాయం చేస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాహసిల్దార్ శివయ్య ఆర్ఐ శంకర్రావు రీ సర్వే డిటి, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పాలకొండ : పాలకొండ మండల పరిధి కొండాపురంలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రెవెన్యూ సదస్సు (ఆర్ఎస్)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి భూ పట్టాదారు చట్టాన్ని రద్దు చేశారన్నారు. ప్రభుత్వ లోగోతో భూమి పట్టా పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. "డి" పట్టా సమస్యలు వివాదాలకు ప్రధానమైనవని,వీటిని పరిష్కరించడంలో శ్రద్ధ వహించాలని ఆమె పేర్కొన్నారు. సదస్సులకు, కార్యాలయానికి వచ్చే రైతుల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఆమె కోరారు. ధాన్యం సేకరణ జరిగిన 48 గంటల్లో డబ్బులు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఆమె తెలిపారు. శనివారం నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పిల్లలను ఆటలు ఆడేందుకు ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు.

కూర్మసాగరం,జంపరకోట ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, ఇది రైతు ప్రభుత్వమని ఆమె అన్నారు. 14,15 ఫైనాన్స్ నిధులు విడుదల చేశామని, వాటి ద్వారా మంచి పనులు చేపట్టవచ్చని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ ప్రతిపాదించిన పనులను మంజూరు చేస్తామని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఉచిత దీపం సిలిండర్లు జారీ చేశామని,రాష్ట్రంలో నెలకొల్పేందుకు చాలా కంపెనీలు ముందుకు వస్తున్నాయని ఆమెతెలిపారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి మహాకూటమి ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత నాపై ఉందన్నారు.చంద్ర బాబు నాయుడు హయాంలో తోటపల్లి ఎడమ ప్రధాన కాలువకు రూ.195.34 మంజూరయ్యాయని,గత ఐదేళ్లలో పనులు సక్రమంగా జరగలేదన్నారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.20 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో డంపింగ్ యార్డు తదితర కొన్ని సమస్యలను పరిష్కరించాల్సి ఉందని,రెవెన్యూ సదస్సుల్లో అందుతున్న సమస్యలపై దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులను కోరారు. కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్)లో భూ సమస్యలపై దాదాపు 50 నుంచి 60 శాతం ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. భూమితో ప్రతి ఒక్కరికీ ఇది భావోద్వేగ బంధమని ఆయన అన్నారు.జిల్లాలో దాదాపు 965 రెవెన్యూ గ్రామాలుండగా వాటి పరిష్కారానికి సదస్సులు నిర్వహించనున్నామని చెప్పారు.చాలా మంది సాధారణ అగ్రిమెంట్‌ను మాత్రమే కలిగి ఉన్నారని,ఇది చట్టబద్ధంగా అధికారం లేనిదని భూమిని రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ఆయన సూచించారు.ఫారం 8 నోటీసు జారీ చేయకుండా వన్ బి అడంగల్‌పై మార్పులు చేయడం జరగదని స్పష్టం చేశారు.భూ హద్దులపై కూడా సర్వే నివేదిక పొందాలని సూచించారు.సదస్సులలో అందజేస్తున్న సేవలన్నీ ఉచితమని ప్రజలకు తెలియజేశారు.ప్రతి గ్రామాన్ని పరిశుభ్రతతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ సదస్సులో మంత్రి సర్టిఫికెట్లు పంపిణీ : పాలకొండ సబ్ కలెక్టర్, సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి యశ్వంత్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఎస్ మన్మధరావు,అర్బన్ స్పెషల్ ఆఫీసర్ సాల్మన్ రాజు, తహశీల్దార్ బాల మురళీకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లా కొండబాబు,స్థానిక ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు రైతులుతదితరులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న భూసమస్యల పరిస్కారం కోసమే ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేసిందని ఎంపిపి బొంగు సురేష్ అన్నారు. శుక్రవారం కొండ చిలకాం గ్రామ పంచాయతీలో రెవిన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో కొండచిలకాం గ్రామం నుండి పది, చిన దోడిజి గ్రామం నుండి ఇరవై, ద్రాక్షిణి నుండి రెండు దరఖాస్తులు అందాయని తహసీల్దార్ రెడ్డి పకీరు తెలిపారు. అందులో పదకొండు కొండ పోడు పట్టాలు ఇవ్వాలని మూడు పిడబ్ల్యూ కిసాన్ ఈకేవైసి చేయించాలని మిగిలినవి మ్యుటేషన్ ఇరవై నాలుగు సరిహద్దు సమస్య పరిష్కరించాలని వచ్చాయన్నారు. ఈ కార్యక్రమానికి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్. గంగరాజు పార్వతీపురం, పాలకొండ డిఎల్ పిఓలు కె. నాగభూషణం, జె. రాంప్రసాద్ లతో పాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం,

మూలిగూడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రభుత్వ విప్ %ఒ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారి భూసమస్యలను విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే సమస్యలను పరిశీలించి, పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు జరుగుతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివన్నారాయణ, మండల స్థాయి అధికారులు, సర్పంచ్, వీఆర్వోలు,కార్యదర్శిలు, నాయకులు లక్ష్మణరావు, ధర్మారావు, దాసు, సీతారాం, రమేష్ మరియు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకే ఉచిత ఇసుక

తహసీల్దార్ వేణుగోపాల్

విశాలాంధ్ర-వై.రామవరం : ఏజెన్సీ ప్రాంతాల్లో గృహనిర్మాణంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ వేణుగోపాల్ పేర్కొన్నారు.ఉచితఇసుక విధానంలో ప్రజల్లో ఉన్న అపోహలకు ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో వివరణ ఇచ్చారు. మండలంలో వగులవద్ద ఇసుకను కొందరు దళారులు అక్రమంగా తరలిస్తుందడం తో రంపచోడవరం సబ్ కలెక్టర్ ఆదేశాలతో ట్రాక్టర్లను సీజ్ చేసి అనుమతులు ఉన్నవారికి చలానా కట్టించి రిలీజ్ చేయడం జరుగు తుందన్నారు. మండలంలో 1130 గృహనిర్మాణం లబ్ధిదారులకు ఇసుక అందించాల్సి ఉందని వాగులలో ఇసుక కొరత ఉన్నందు వల్ల అనుమతుల మేరకు పూర్తిగా లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వీఆర్వో, పంచాయితీ కార్యదర్శులు నుండి హౌసింగ్ ఏఇ ఇచ్చిన అనుమతి పత్రంతో ఉచిత చలానా పొంది ఉచిత ఇసుక తీసుకు వెళ్లాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.దళారులకు పూర్తిగా నిర్మూలించడం దీని ఉద్దేశ్యమని అన్నారు.

హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవంనాడే గుండెపోటుతో ఉత్తమ హోంగార్డ్ మృతి

విశాలాంధ-పార్వతీపురం/బలిజిపేట : జిల్లాలో 62వ హెూంగార్డ్సు ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించిన కొన్ని గంటలవ్యవధిలోనే పార్వతీపురం కలెక్టర్ బంగ్లావద్ద విధులు నిర్వహిస్తున్న ఉత్తమహెూంగార్డు గుండెపోటుతో మృతిచెందడం జిల్లాలోని అందరి హెూంగార్డులను విస్మయపరిచింది.వివరాలు పరిశీలిస్తే బలిజిపేట మండలంలోని పెదపెంకి గ్రామానికి చెందిన బూడి నారాయణస్వామి(45) బలిజిపేట పోలీస్‌స్టేషన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు .ఆయనకు మంచి హెూం గార్డని పేరుంది. పెరేడ్ కమాండర్ రమేష్ సారధ్యంలో జిల్లాలోని హెూంగార్డ్స్ అంతా గత ఐదురోజుల నుండి హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించి పెరేడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కాని బూరి నారాయణస్వామిను పెరేడ్ కార్యక్రమానికి కాకుండా జిల్లాకలెక్టర్ బంగ్లా వద్ద విధులు అప్పగించారు. శుక్రవారం విధులకు హాజరైన నారాయణస్వామి విధులు నిర్వహిస్తున్న సమయంలో సాయంత్రం 4గంటల సమయంలో ఒక్కసారి నొప్పి రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొన్ని నిమిషాల వ్యవధిలోనే మృతిచెందారు. గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని ఆయన స్వగ్రామానికి బలిజిపేట ఎస్సై సింహాచలం ఆధ్వర్యంలో తరలించారు.

పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటయిన తర్వాత మొదటసారిగా హెూంగార్డ్స్ 62వ రైజింగ్ డేను శుక్రవారం జరుపుకోవడం, జిల్లా పోలీస్ అధికారులు ప్రశంసలు కురిపించడం, పలువురికి సత్కారాలు చేయడం, హెూంగార్డులు సంతోషంగా ఉన్న సమయంలోనే నారాయణస్వామి మృతిచెందారన్న వార్త తెలిసి వారందరూ తేరుకోలేకపోతున్నారు. సమాచారం తెలిసిన వెంటనే వారంతా జిల్లా ఆసుపత్రి వద్దకు చేరుకొని నారాయణస్వామి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. బలిజిపేట పోలీస్ స్టేషన్లో కూడా నారాయణస్వామి మృతి చాలా బాధాకరమని పోలీస్ సిబ్బంది తెలిపారు. నారాయణస్వామి స్వగ్రామం పెదపెంకి గ్రామంలో విషాదఛాయలు నెలకున్నాయి. ఆయనకు సూరపునాయుడు, గున్నమ్మలు తల్లిదండ్రులు ఉండగా, భార్య శారదతో పాటు కుమార్తె రక్షిత ఉన్నారు. నారాయణస్వామి మృతితో భార్య, కుమార్తె తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు బంధుమిత్రుల రోధన వర్ణనాతీతం.

నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

విశాలాంధ్ర-సీతానగరం/గరుగుబిల్లి : ధాన్యంను రైస్ మిలర్స్ నుండి గోడౌన్ కి వచ్చేటప్పుడు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మిల్లుల నుండి బియ్యాన్ని గౌడౌన్లకు తరలించే చర్యలకు ముహూర్తం పెట్టగా గరుగుబిల్లి మండలంలోని సుంకి గ్రామంలో ఉన్న సివిల్ సప్లై కార్పొరేషన్ గౌడౌన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జేసీ హాజరై కొబ్బరికాయ కొట్టి బియ్యం తరలించే వాహన తరలింపును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల నుండి సేకరించిన ధాన్యంను రైస్ మిల్‌కు పంపేటప్పుడు తూకం సరిగ్గా ఉందో, లేదో సరిచూసుకోవాలని సూచించారు. రైస్ మిల్ నుండి గోడౌన్‌కి వచ్చే బియ్యం నాణ్యతా పరిమాణాలు పరిశీలించిన తరువాతే తీసుకోవాలన్నారు. అనంతరం గౌడౌన్‌లో ఉన్న బియ్యం నాణ్యతను జేసీ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బిల్లుల నుండి గౌడౌన్లకు సిఎంఆర్ రైస్ తరలింపు ప్రక్రియ ప్రారంభమైనదని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ బి. శ్రీనివాసరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, గౌడౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సీతానగరం మండలంలోని సూరంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఆమె ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బందికి సూచనలు చేసి సకాలంలో ధాన్యం తీసుకునే చర్యలు చేపట్టాలన్నారు.